ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి | మంగళవారం సెప్టెంబర్



## కుంగ్‌ఫూ, కరాటే రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో విన్నర్స్ ఇంగ్లీష్ స్కూల్ విద్యార్థులు.

**కొడిమ్యాల, సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర )**

సోమగూడెం, బెల్లంపల్లిలో నిర్వహించిన సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ 6వ రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ ఓ కరాటే ఛాంపియన్‌షిప్‌లో విన్నర్స్ ఇంగ్లీష్ స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




ఈపోటీల్లో పాఠశాల చెందిన 4వ తరగతి 3వ తరగతి విద్యార్థులు ఎన్ . సాన్వి, ఎం . సన్నిహిత బి . భవ్యశ్రీ, ఎం. మోక్షిత్ ఏ . నిహాస్విక, ఎం. శ్రీకార్థి తమ ప్రతిభను ప్రదర్శించి కుంగ్‌ఫూ, కరాటేలో వివిధ విభాగాల్లో పోటీపడ్డారు. విద్యార్థులకు ఏ . రాజు మాస్టర్ గారి ఆధ్వర్యం లో శిక్షణ అందించారు.విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ తో పాటు సర్టిఫికెట్స్ అందించారు విద్యార్థుల పాల్గొనడంపై విన్నర్స్ ఇంగ్లీష్ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు , భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించడంలో.పిల్లల యొక్క తల్లితండ్రుల ప్రోత్సహం ఎంతో అవసరమని తెలిపారు.

## నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్‌డఆర్ పనులను వేగవంతం చేయాలి :: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**జగిత్యాల, సెప్టెంబర్-21( విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో):**

రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ (ఆర్‌డఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు



కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.2026--27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. పేజి 2లో

## వినాయక నిమజ్జనంపై కీలక సమావేశం

**మెట్ పల్లి సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):**



వేంపేట్ గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులు, యూత్ అధ్యక్షులు, సభ్యులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించారు. పేజి 2లో

## విద్యారంగంలో పెద్దపల్లి జిల్లా టాప్.....

**65 కోట్ల రూపాయల తో ప్రభుత్వ బడుల ఆధునీకరణ..**

**కాంగ్రెస్ సర్కారులో విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంపు..**

**కాంగ్రెస్ హయంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం..**

**రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

**ఓదెల సెప్టెంబర్ 21,(విజన్ ఆంధ్ర)**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించడానికి వచ్చిన ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కు మండల విద్యాధికారి రమేష్,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శిరీష,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.హరేరామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అల్పాహారాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి కళాశాల అధ్యాపకులతో చర్చించి కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి









శాసనసభ్యులు విజయ రమణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహారం కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులు తీవ్ర

## ఎస్ జి ఎఫ్ ఐ క్రీడా పోటీల్లో కొలనూరు విద్యార్థుల ప్రతిభ....

**ఓదెల సెప్టెంబర్ 21,(విజన్ ఆంధ్ర)**



సుల్తానాబాద్‌లో నిర్వహించిన డివిజనల్ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీల్లో కొలనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి పెద్ద సంఖ్యలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.డివిజనల్ స్థాయి పోటీల్లో అండర్ 17 బాలికల విభాగంలో సౌమ్య శ్రీ డిస్కస్ త్రో లో బంగారు పతకం,షాట్‌పుట్‌లో రజత పతకం సాధించి ప్రతిభ కనబరిచారు.కె. కీర్తన 800 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించారు.అండర్ 17 బాలుర విభాగంలో విష్ణు షాట్‌పుట్ లో రజత పతకం,అండర్ 14 బాలుర విభాగంలో శ్రావణ్ డిస్కస్ త్రోలో కాంస్య పతకం,సాయి చరణ్ 100 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించి పాఠశాలకు పేరు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాసు,గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య,ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి అభినందించారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్‌డఆర్ పనులను వేగవంతం చేయాలి :: రాష్ట్ర నీటిపారుదల

(మొదటి పేజీ తరువాయి..)

విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు.

జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.

విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా భూసేకరణను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవార్డు జారీ చేసిన తరువాత కూడా చాలా కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,101



కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,504 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.

పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక మొత్తంలో పరిహారం కోరుతున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, కలికోట సూరమ్మ ప్రాజెక్టుకు రూ.35.50 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ.8 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన రూ.27.50 కోట్లను లబ్ధిదారులకు చెల్లించే ప్రక్రియ కొనసాగుతోందని, మరో 10 రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని వివరించారు.

ఎల్లంపల్లి ప్రాజెక్టు మెయిన్ కెనాల్ పనులకు రూ.20 కోట్లు మంజూరయ్యాయని, ప్రస్తుతం పీడీ ప్రక్రియ పురోగతిలో ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, ఇతర పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, ఆర్.డి.ఓ లు, ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో పెద్దపల్లి జిల్లా టాప్.....

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజా ప్రభుత్వంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ అల్పాహారం వర్తిస్తుందన్నారు.గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని,ప్రజా ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో పెద్దపల్లి నియోజకవర్గంలో 65 కోట్ల రూపాయల తో పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీ,నూతన తరగతి గదులు,మరుగుదొడ్లు,తదితర అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు.200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. మిగిలి ఉన్న పనులను సంవత్సర కాలంలో పూర్తి చేస్తామన్నారు.విద్యారంగంలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవడం గర్వకారణం అన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామానికి,మండలానికి,జిల్లాకు, రాష్ట్రానికి,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమేష్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శిరిష,స్థానిక సర్పంచ్ సతీష్, ఉపాధ్యాయులు,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి,డైరెక్టర్లు,పలు గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం-రంగు సత్యనారాయణ గౌడ్.

**కమాన్‌పూర్, సెప్టెంబర్ 21:(విజన్ ఆంధ్ర )**

ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. సోమవారంకమాన్‌పూర్ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ మహమ్మద్ రఫిక్ సోహెల్ పాల్గొన్నారు. 'సరైన పోషణ--ఆరోగ్య తెలంగాణ' లక్ష్యంగా మహిళలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహారంపై అవగాహన కల్పించారు.సప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా గర్భం దాల్చినప్పటి నుంచి చిన్నారులకు రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తీసుకోవాల్సిన పోషకాహారంపై వివరించారు. ఆకుకూరలు, పప్పులు, చిరుధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు, పండ్లు, పాలు, గుడ్లు, బాలామృతం వంటి పోషక పదార్థాలను సమతుల ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, శారీరక ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్ సూర్యకళ, వార్డు సభ్యులు పంజా సాయిరాం, మేరుగు కుమార్, గొట్టె సరిత, టీచర్లు భాగ్య, కృష్ణకుమారి, కుక్క కుమారి, నాగసరోజన, మణి, ఆశా వర్కర్ కృష్ణవేణి పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనంపై కీలక సమావేశం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సమావేశానికి మెట్‌పల్లి ఎస్సై కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై నిమజ్జన కార్యక్రమంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, యువత పాటించాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా డీజే వినియోగం, అధిక శబ్దం వల్ల కలిగే ఇబ్బందులు, శబ్ద కాలుష్యం తదితర అంశాలపై వివరించారు. పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.

ఈ సందర్భంగా సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వేంపేట్ గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని అందరూ కలిసి ఐక్యత, సోదరభావంతో విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సహకరించాలని హితవు పలికారు.వినాయక మండపాల నిర్వాహకులు, యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గానికి, పోలీసులకు అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు.అనంతరం మెట్‌పల్లి ఎస్సై కిరణ్‌ను గ్రామపంచాయతీ పాలకవర్గం, వినాయక మండపాల నిర్వాహకులు మరియు యూత్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సమావేశంలో ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు చంద్రాచారి దశకంఠ రాజు, జెల్ల శ్రీనివాస్ యాదవ్, నల్ల రాజశేఖర్ రెడ్డి, నలిమేల అంజిరెడ్డి, పాలకవర్గ సభ్యులు గోరుమంతుల రఘు, మారంపెల్లి లత- రమేష్,బీర్కుల మౌనిక--మహేష్, మగ్గిడి శైలజ--రాము, అలాగే వివిధ వినాయక మండపాల నిర్వాహకులు మరియు యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## నిమజ్జన బందోబస్తుకు సిద్ధం!!

**గత లోపాలు పునరావృతం కావొద్దు**

**నిమజ్జన స్థలాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు**

**రెస్క్యూ బృందాలు, ఈతగాళ్లు సిద్ధం**

**శోభాయాత్ర మార్గాల్లో ట్రాఫిక్ ప్రణాళిక**

**విద్యుత్ ప్రమాదాల నివారణకు ముందస్తు తనిఖీలు**

**సీపీ అంబర్ కిశోర్ ఝా**

**పెద్దపల్లి బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):**


వినాయక నిమజ్జన వేడుకలకు రామగుండం కమిషనరేట్ అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమైంది. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేసుకునేలా అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ అంబర్



కిశోర్ ఝా స్పష్టం చేశారు. సోమవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతేడాది ఎదురైన లోటుపాట్లను ఈసారి పునరావృతం కాకుండా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. నిమజ్జన స్థలాలు, శోభాయాత్ర మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలను ముందే పరిశీలించి భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నీటి లోతు ఎక్కువగా ఉన్న ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ఈతగాళ్లు, రెస్క్యూ బృందాలను అందుబాటులో ఉంచాలని ఫిషరీస్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులను కోరారు. మున్సిపల్ శాఖ పారిశుద్ధ్యం, తాగునీరు, లైటింగ్ బాధ్యతలు చేపట్టాలని, విద్యుత్ శాఖ తాత్కాలిక కనెక్షన్లు, వేలాడుతున్న వైర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అగ్నిమాపక శాఖ కీలక ప్రాంతాల్లో ఫైర్ టెండర్లు సిద్ధంగా ఉంచాలని, సింగరేణి అధికారులు రహదారుల నిర్వహణలో సహకరించాలని సీపీ కోరారు.శోభాయాత్ర సజావుగా సాగేందుకు ట్రాఫిక్ మళ్లింపు, రద్దీ నియంత్రణ, బందోబస్తుపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీపీ ఆదేశించారు. క్రేన్లు, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సుల సమన్వయంపై ముందస్తు ప్రణాళిక ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ కె.శ్రీనివాస్, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ కృష్ణకుమార్, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, జైపూర్ సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ భూమేష్ తో పాటు పలు శాఖల అధికారులు హాజరయ్యారు.

# ఎస్ఐఆర్‌లో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు అందించి పకడ్బందీగా విచారణ చేపట్టాలి :: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి








**ప్రతి ఓటరుకు నోటీసు అందేలా చర్యలు తీసుకోవాలి**

**విచారణ ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనల ప్రకారం నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

**జగిత్యాల, సెప్టెంబర్ 21 సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో):**

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, వారితో పకడ్బందీగా విచారణ నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.

సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ, పంపిణీ, విచారణ ప్రక్రియపై జిల్లాల వారీగా సమీక్షించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఫారమ్ 6, 7 మరియు 8ల పరిష్కారాన్ని చివరి నిమిషం వరకు వాయిదా వేయకుండా తొందరగా పరిష్కరించాలని ఆదేశించారు.25 లోపు అన్ని పనులు పూర్తి చేసుకోవాలని ఆఖరి 10 రోజులు చివరి క్షణం సవరణల కొరకు కేటాయించాలని కోరారు.

ఖీశీతీఎ 6 తో డిక్లరేషన్ ఫారం తప్పకుండా ఇవ్వడం తప్పనిసరి అని మరియు నోటీస్ లు దీశ్రీశీ లు మాత్రమే పంపిణీ చెయ్యాలని దీూా లని పంపిణీలో పాల్గొననివ్వద్దు అని ఆదేశించారు.వయో వృద్ధులకు, అంగ వైకల్యం కలవారు మరియు విదేశాల్లో లో ఉన్న వారి తరపున వారి కుటుంబ సభ్యులు హియరింగ్ కి హాజరయ్యి సంబంధిత డాక్యుమెంట్స్ ఇవ్వగలరని తెలిజేశారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సతత్య ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కారం వంటి ప్రతి ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు.అక్టోబర్ 25 గడువును దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని, చివరి దశలో పనులు పేరుకుపోకుండా ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ల

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ .లత, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్ లు, ఎన్నికల అధికారులు, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో ఘనంగా ఇంద్రసేన మహా గణపతి అన్నప్రసాద కార్యక్రమం

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 21(విజన్ ఆంధ్ర):**





పట్టణంలోని ప్రసిద్ధ ఇంద్రసేన మహా గణపతి మండపం వద్ద మహా అన్నప్రసాద కార్యక్రమం అత్యంత వైభవంగా, కనులపండువగా నిర్వహించబడింది. వినాయక చవితి వేడుకల సందర్భంగా భక్తుల కొంగు బంగారమైన ఇంద్రసేన గణపతిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. సుమారు 3,000 మందికి పైగా భక్తులు ఈ దివ్య ప్రసాదాన్ని స్వీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులందరి సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. దేవుని కృపతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తున్నాము అని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.అన్నప్రసాదం స్వీకరించేందుకు మహిళలు, పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు ఘనంగా చేశారు. భక్తులందరితో కూడిన ఈ వేడుక మెట్‌పల్లి పట్టణంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ యూత్ అధ్యక్షులు, యూత్ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో మరింత పారదర్శకంగా ప్రజలకు రేషన్ పంపిణీ..

**మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.**

**వేములవాడ సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర )**



వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఒక రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారం తో వేములవాడ నియోజకవర్గం లో వేములవాడ పట్టణంలో వేల మంది అర్హులైన లబ్ధిదారులకు పేదలకు రేషన్ కార్డులు అందించడం జరిగిందని రానున్న రోజుల్లో కూడా అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి రేషన్ కార్డులు అందిస్తామని వారన్నారు రాష్ట్రంలోని అర్హులైన పేదలకు మరింత మెరుగైన ఆహార భద్రత కల్పించడంతో పాటు రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంచే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని పాత కాగితపు రేషన్ కార్డుల స్థానంలో ఆధునిక సాంకేతికతతో కూడిన స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకరావడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సులభంగా అందేలా చర్యలు చేపడుతుందని స్మార్ట్ రేషన్ కార్డుల్లో క్యూఆర్ కోడ్, హోలోగ్రామ్ వంటి భద్రతా ప్రమాణాలు ఉండటంతో నకిలీ కార్డులను అరికట్టడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్ అందేలా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం పటిష్టం చేసిందని రేషన్ పంపిణీ ప్రక్రియలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు లబ్ధిదారుల వివరాలను డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు ఈ కార్డులు ఉపయోగపడనున్నాయని,ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో నాణ్యమైన సన్నబియ్యం, ఇతర నిత్యావసర సరుకులను పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మున్సిపల్ చైర్మన్ తెలిపారు,స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత సులభతరంగా,వేగంగా సేవలుఅందనున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వెంగళ అనిత శ్రీకాంత్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఫీర్ మహమ్మద్, రేషన్ డీలర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

**జగిత్యాల సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో):**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి








**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 57**

**జగిత్యాల, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో):** ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.
ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, డిఆర్ఓ కె. వై ప్రసాద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బుధవారం రోజున వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువు కట్ట పైన జరిగే నిమర్జనం ఏర్పాట్లను... కమిషనర్ లోకేష్ తో కలిసి పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు..

**వేములవాడ సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర )**



ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున జరిగే వినాయక నిమర్జనానికి మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రజలకు నిమర్జనం చేసుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిమజ్జన ప్రదేశాల వద్ద అవసరమైన మౌలిక వసతులు, విద్యుత్ దీపాల ఏర్పాటు, బారికేడింగ్,పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని పట్టణ ప్రజలు యూత్ సభ్యులు కూడా ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో వినాయక నిమర్జనాన్ని శాంతి యుతంగా జరుపుకోవాలని ప్రజలకు కూడా ఏమైనా ఇబ్బంది ఉంటే మా దృష్టికి గాని అధికారుల దృష్టికి గాని తీసుకరావాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కొండ రాజశేఖర్,మేనేజర్ సంపత్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ సుకుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్!!

**ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు**

**హామీల అమలు ఏది రేవంత్**

**ప్రజా సమస్యలపై జవాబు చెప్పాలి**

**టీషర్టులపై ఎందుకీ ఆంక్షలు?**

**దళిత భూములపై రాజకీయమా?**

**బీఆర్ఎస్ నేత వ్యాళ్ల హరీష్ రెడ్డి**




**పెద్దపల్లి బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):** ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై నిలదీస్తే సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాళ్ళ హరీష్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం గోదావరిఖనిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల అసలు సమస్యలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలు, ఆరోపణలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు. హామీల అమలును డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళ్తే మార్షల్స్‌తో అడ్డుకున్నారని, ఇదే సమయంలో పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ టీషర్టులు ధరించడం సరైనదైతే తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీషర్టులు ధరించడం ఎందుకు తప్పని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ భూములపై వెయ్యి ఎకరాలు, 800 ఎకరాలు అంటూ ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా 66 ఎకరాలు అంటున్నారని, ఈ భిన్నమైన లెక్కలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుల పేరుతో ఉన్న అసైన్డ్ భూముల అంశాన్ని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా కొత్త వివాదాలు తెరపైకి తేవడం ద్వారా అసలు సమస్యలను మరుగునపరచాలని చూస్తున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు.సింగరేణి ప్రాంత ప్రజలు, కార్మికుల భూములు, ఇళ్ల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన పరిష్కారం చూపాలని హరీష్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో సింగరేణి భూముల్లో ఇళ్ల నిర్మాణానికి వెసులుబాటు కల్పించేలా జీఓ 76 తీసుకొచ్చామని, ప్రస్తుతం జీఓ 22ఏ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. భూముల విషయంలో 30 శాతం వాటా తీసుకునే ప్రయత్నం జరుగుతోందని పేర్కొంటూ ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూ వ్యవహారాలు, రియల్ ఎస్టేట్ అంశాలపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ప్రజలకు కావాల్సింది రాజకీయ డ్రామాలు కాదని.. హామీల అమలు, భూములకు భద్రత, సమస్యలకు పరిష్కారమని స్పష్టం చేశారు. డైవర్షన్ రాజకీయాలతో ప్రజల దృష్టిని ఎంతకాలం మళ్లించినా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు మాయమవ్వవని, ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాల్సిందేనని హరీష్‌రెడ్డి తేల్చిచెప్పారు. సమావేశంలో ఐత శివకుమార్, బక్కి కిషన్, జహీద్ పాషా, పోలాడి శ్రీనివాస్, బూరుగు వంశీకృష్ణ, చొప్పరి శ్రీనివాస్, పశుపుల బాపు, మేకల రామస్వామి, బోట్ల పోషం, రొడ్డ సంపత్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, కదర్ల శ్రీధర్, కడమండ్ల శ్రీహరి, కంకర దేవేందర్, కొండా సురేష్, పోయిల రవి, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, సార్ల ఉదయ్, నెవూరి నరేష్, ములుగురి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి మన వంతు సహాయపడుదాం

**అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ చైర్ పర్సన్ : తోట లహరి**

**వేములవాడ సెప్టెంబర్ 21(విజన్ ఆంధ్ర )** వేములవాడ పట్టణం 20వ వార్డ్ అంబేద్కర్ నగర్ నివాసి పెంట గౌతమ్ కుమార్ మరణించారని అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు భోజనం పంపించమనీ స్థానికులు పెంట స్వరుణ్ ట్రస్ట్ నెంబర్ కు ఫోన్ చేసి విషయం వివరించగా అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు సకాలంలో భోజనం పంపించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి రాజేష్ అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో దురదృష్ట వశాత్తూ ఎవరైనా మరణిస్తే వారికి సంబంధిత వెక్తులు గానీ స్థానికులు గానీ ట్రస్ట్ నంబర్ 8919376459కు ఫోన్ చేసి విషయం వివరిస్తే వారి కుటుంబ సభ్యులకు 15మందికి సరిపడా భోజనన్ని సకాలంలో ఉచితంగా పంపించడం జరుగుతున్నదని ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి రాజేష్ అన్నారు.



## చిన్నారుల సంపూర్ణ ఎదుగుదలకు పౌష్టికాహారమే కీలకం

**బాల్‌నగర్ అంగన్వాడీ కేంద్రంలో 9వ మాస పోషణ కార్యక్రమం**

**వేములవాడ, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):** పట్టణంలోని 15వ వార్డు బాల్‌నగర్ అంగన్వాడీ కేంద్రంలో 9వ మాస పోషణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్యమైన పౌష్టికాహారం ఎంతో అవసరమన్నారు. గర్భిణీలు, బాలింతలు కూడా పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



# అక్టోబర్ 6న చలో ఉస్మానియా యూనివర్సిటీ

**మాదిగ విద్యార్థుల జాతీయస్థాయి ప్రతినిధుల సభను విజయవంతం చేయాలి**

**శాతవాహన యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు**




కరీంనగర్ సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర) ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణంతో పాటు అక్టోబర్ 6న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయస్థాయి ప్రతినిధుల సభను విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలో మాదిగ విద్యార్థుల సమావేశాన్ని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో-ఇంచార్జి చంచల నవీన్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్ఎఫ్ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఇంచార్జి డాక్టర్ కొమ్ము శేఖర్ మాదిగ హాజరై మాట్లాడారు. మహనీయులు కలలు కన్న సమసమాజ నిర్మాణం కోసం మాదిగ విద్యార్థులు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగ విద్యార్థులకు అందే విధంగా యూనివర్సిటీ స్థాయి విద్యార్థుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమసమాజ నిర్మాణంలో ఎంఎస్ఎఫ్ కీలక పాత్ర పోషించాలని, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలకు శాతవాహన యూనివర్సిటీ మాదిగ విద్యార్థులు అండగా నిలవాలని కోరారు. అక్టోబర్ 6న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో మాదిగ విద్యార్థుల జాతీయస్థాయి ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. మాదిగ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శాతవాహన యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ అనంతరం శాతవాహన యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చింతల అశోక్ మాదిగ (ఎల్ఎల్బీ), అధికార ప్రతినిధిగా మారపల్లి రాజు మాదిగ (ఎంఏ తెలుగు), ప్రధాన కార్యదర్శిగా తక్కెనపల్లి సరేష్ మాదిగ (ఎంసీఏ), ఉపాధ్యక్షులుగా అందె రాజ్‌కుమార్ మాదిగ (ఎంఏ ఎకనామిక్స్), ఎం. యోగి మాదిగ (ఎంసీఏ), కార్యదర్శిగా కత్తెరపాక రాహుల్ మాదిగ, సహాయ కార్యదర్శిగా సురేందర్ బాబు మాదిగ (ఎల్ఎల్బీ)లను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా కనకం ప్రవీణ్ మాదిగ, దావా సుధీన, గోగర్ల కృష్ణవేణి, ఉప్పులేటి వైష్ణవి, మెరుగు పావని తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కనకం గంగ నరేష్ మాదిగతో పాటు శాతవాహన యూనివర్సిటీకి చెందిన మాదిగ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్యాల మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి: 11 అర్జీల స్వీకరణ

మల్యాల, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):



జగిత్యాల జిల్లా మల్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అవునూరి స్వాతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 11 వినతిపత్రాలు అందాయి ప్రజావాణిలో వివిధ శాఖలకు చెందిన 16 మంది మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యల పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు

## ముచ్చర్లలో పాత కేబుల్ తొలగించి కొత్త కేబుల్ ఏర్పాటు చేయాలని గ్రామస్తుల డిమాండ్

గంభీరావుపేట సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర) గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో పాతబడిన ఏబి కేబుల్ కారణంగా విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. కేబుల్ పాడైపోవడంతో విద్యుత్ హెచ్చుతగ్గులు, సరఫరా నిలిచిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విద్యుత్ అంతరాయాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యను విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి, పాత కేబుల్‌ను తొలగించి కొత్త కేబుల్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. విద్యుత్ సరఫరా సజావుగా ఉండేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.



# కళ్ళు తెరిచిన ఆర్జీ 2 అధికారులు!!

**క్వార్టర్లపై సింగరేణి కొరడా**

**ఆక్రమణదారులకు నోటీసు షాక్**


**అనధికార క్వార్టర్లకు చెక్**

**ఉద్యోగులకు ఊరట..అర్హులకే క్వార్టర్లు**

పెద్దపల్లి బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): బొగ్గు పొరల మధ్య.. తమ ప్రాణాలను పణంగా పెట్టి, చీకటి సొరంగాల్లో చెమటోడ్చి దేశానికి వెలుగునిస్తున్న అసలైన సింగరేణి కార్మికుడి గుండె గోడు ఎట్టకేలకు అధికారుల కంట పడింది. అర్హులైన ఉద్యోగులు తలదాచుకోవడానికి ఇల్లు లేక అల్లాడిపోతుంటే, దశాబ్దాలుగా ఏ అధికారమూ లేకపోయినా హక్కుదారుల్లా క్వార్టర్లను ఆక్రమించుకుని చక్రం తిప్పుతున్న అక్రమార్కుల భరతం పట్టేందుకు ఆర్జీ-2 అధికారులు ఎట్టకేలకు కళ్ళు తెరిచారు.

**అసలైనోళ్లకు అందని వసతి.. అన్యుల పాలవుతున్న గూడు!**

చెమట చిందించి కంపెనీకి లాభాలు తెస్తున్న ప్రతి నిజమైన ఉద్యోగికి ఓ చక్కని గూడు దక్కాలి. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉంది. అర్హులైన సింగరేణి ఉద్యోగులకు సరైన వసతి దక్కకుండా.. అనర్హులు, అనధికార వ్యక్తులు చట్టవిరుద్ధంగా కంపెనీ క్వార్టర్లను తమ గుప్పిట్లో పెట్టుకున్న దయనీయ దృశ్యాలు ఆర్జీ-2 ప్రాంతంలో నిత్యం కనిపిస్తున్నాయి. ఈ అన్యాయాన్ని ఇకపై చూస్తూ ఊరుకోలేమని హెచ్చరిస్తూ.. ఆర్జీ-2 ప్రాంత క్వార్టర్ల కేటాయింపు కమిటీ ఇప్పుడు ఉక్కుపాదం మోపింది.



క్వార్టర్ ఖాళీ చేయింపు నోటీసు

Date: 18.09.2026

RG2 ... Allotment Committee, RG2 Area ... House

1\. [illegible]

2\. ... 18.09.2026 ... HAC, RG2 Area ... 30 ... 18.10.2026 ...

3\. ... 30 ...

4\. ... procedure ... Eviction ...

HAC, RG2 Area

**ఉక్కుచిచ్చు రేపుతున్న 30 రోజుల డెడ్‌లైన్!**

అక్రమంగా తలదాచుకుంటున్న వారికి అధికారులు స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. సెప్టెంబర్ 18వ తేదీన వెలువడిన ఈ నోటీసు ప్రకారం.. సరిగ్గా 30 రోజుల గడువు ఇస్తున్నట్లు ప్రకటించారు. అంటే అక్టోబర్ 18 లోపు అనధికార ఆక్రమణదారులు అందరూ స్వచ్ఛందంగా క్వార్టర్లను ఖాళీ చేసి, సంబంధిత అధికారులకు తాళాలు అప్పగించాల్సిందే.

**తగ్గేదే లే.. కరెంటు, నీళ్లు బంద్!**

ఒకవేళ ఆక్రమణదారులు ఈ గడువును పెడచెవిన పెడితే మాత్రం.. తదుపరి పరిణామాలు మరింత కఠినంగా ఉండబోతున్నాయి. గడువు ముగిసిన క్షణం నుంచి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఆ క్వార్టర్లకు సంబంధించిన విద్యుత్ మరియు నీటి సరఫరాను శాశ్వతంగా నిలిపివేయనున్నారు. ఆ తర్వాత కంపెనీ నిబంధనల ప్రకారం చట్టపరమైన ఎవిక్షన్ ప్రొసీజర్ అమలు చేసి, ఆ గృహాలను బలవంతంగానైనా సరే స్వాధీనం చేసుకుంటామని అధికారులు తేల్చిచెప్పారు.

**అక్రమార్కుల్లో వణుకు.. నిజమైన ఉద్యోగుల్లో ఆశల వెలుగు!**

ఈ సంచలన నిర్ణయంతో ఏళ్ల తరబడి అక్రమంగా క్వార్టర్లను అలుముకున్న కేటుగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మరోవైపు, ఇళ్లకోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తూ వేదన పడుతున్న అర్హులైన సింగరేణి ఉద్యోగుల కుటుంబాల్లో మాత్రం ఈ వార్త సరికొత్త ఆశలను, ఆనందాన్ని నింపుతోంది. కష్టపడే ప్రతి సింగరేణి బిడ్డకు న్యాయం జరిగే రోజు రానే వచ్చిందంటూ కార్మిక లోకం హర్షం వ్యక్తం చేస్తోంది.

## ఘనంగా పర్యాటక దినోత్సవ పోటీలు: జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

మల్యాల, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): మల్యాల మండలంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని సెప్టెంబర్ 27 పురస్కరించుకుని మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం విద్యార్థులకు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఇంపార్టెన్స్ ఆఫ్ టూరిజం అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం (స్పీచ్) విభాగాల్లో పోటీలు జరిపారు. ప్రతి విభాగం నుంచి ప్రతిభ కనబరిచిన ముగ్గురు చొప్పున విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేశారు. వీరు ఈ నెల 27న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని మండల విద్యాశాఖ అధికారి ఎన్. జయసింహారావు తెలిపారు. విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, రవి, గంగాధర్, శైలజ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలి

**పదవులు దక్కకపోవడంపై మండల స్థాయిలో మాదిగల అంతర్గత సమావేశం**

**మూకుమ్మడి రాజీనామాలపై చర్చ జరుగుతోందన్న ప్రచారం**



కోనరావుపేట సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర)

కోనరావుపేట మండల పరిధిలోని అధికార పార్టీ లో రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మాదిగ సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదనే అంశంపై మాదిగ సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు అంతర్గత సమావేశం నిర్వహించినట్లు సమాచారం. మండలంలో మాదిగ సామాజిక వర్గానికి గణనీయమైన జనాభా, ఓటు ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ నామినేటెడ్ పదవులు, మార్కెట్ కమిటీలు, వివిధ కమిటీలు, పార్టీ పదవులు తదితర విషయాల్లో తగిన ప్రాతినిధ్యం లభించడం లేదనే అభిప్రాయాలను సమావేశంలో పలువురు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది."ఓటు సమయంలో మాదిగల ప్రాధాన్యత గుర్తుకు వస్తుంది.. పదవుల పంపకంలో మాత్రం ఎందుకు గుర్తుకు రావడం లేదు" అనే ప్రశ్నను పలువురు నాయకులు లేవనెత్తినట్లు సమాచారం. సామాజికంగా, రాజకీయంగా మాదిగలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నట్లు తెలిసింది.ఇదిలా ఉండగా, ప్రస్తుత పరిస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న కొందరు నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా రాజీనామాలు చేయాలా లేక పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తీసుకురావాలా అనే అంశంపై కూడా చర్చించినట్లు మండలవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అయితే రాజీనామాలపై తుది నిర్ణయం తీసుకున్నట్లు అధికారికంగా వెల్లడించలేదు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు నామినేటెడ్ పదవులు, కమిటీలు, పార్టీ బాధ్యతల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని, సామాజిక న్యాయం పాటించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై పార్టీ అధిష్టానం మరియు ప్రజాప్రతినిధులు స్పందించి మాదిగ నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని వారు కోరుతున్నారు. "ప్రాతినిధ్యం కోసం ప్రశ్నించడం ఎవరికీ వ్యతిరేకం కాదు. సామాజిక న్యాయం కోసం జరిగే ప్రజాస్వామ్య పోరాటం" అని సమావేశంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నట్లు సమాచారం.

## తెలంగాణరోస్టర్ విధానాన్ని సవరించాలని

## మాల మహానాడు డిమాండ్

**ప్రజావాణిలో ఫిర్యాదు**

గంభీరావుపేట సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర)



రోస్టర్ విధానంలో మార్పులు చేయాలని, 99 జీవోను రద్దు చేసి 22 రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో సోమవారం గంభీరావుపేట ప్రజావాణిలో తహసిల్దార్ మారుతి రెడ్డి కి ఫిర్యాదు చేశారు.మాల విద్యార్థులు, ఉద్యోగస్తులు, నిరుద్యోగులకు రోస్టర్ విధానం వల్ల అన్యాయం జరుగుతోందని మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మాల మహానాడు పిలుపు మేరకు ప్రజావాణిలో ఫిర్యాదులు అందజేస్తున్నట్లు తెలిపారు. మాల వర్గానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం రోస్టర్ విధానాన్ని పునఃపరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి మల్ల రాజనర్సు, మల్యాల రాజ్వీర్, ఎగదండి అర్జున్, దోషల శంకర్, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలపై పోలీస్!!

**స్పందనప్రజావాణి వేదికగా కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

**ఫిర్యాదులను స్వయంగా విని తక్షణ చర్యలు**

**పెద్దపల్లి, మంచిర్యాల ప్రజల వినతులకు స్పందన**



పెద్దపల్లి బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రజల సమస్యలకు ప్రత్యక్ష వేదికగా నిలిచింది. కమిషనర్ అంబర్ కిశోర్ ఝా స్వయంగా ప్రతి ఫిర్యాదుదారుతో మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వినతిపత్రాలను సమర్పించగా, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమవుతూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న ఈ చర్య ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ కూడా పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నామని కమిషనర్ పేర్కొనడం ప్రజల్లో నమ్మకాన్ని పెంచింది. ప్రజల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఆయన మరోసారి హామీ ఇచ్చారు. ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రజలకు న్యాయం జరిగేలా, పోలీస్ శాఖ ప్రజలతో నేరుగా మమేకమయ్యేలా ఒక వేదికగా నిలిచింది. ప్రజల సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా పోలీస్ శాఖ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని మరింత బలపరిచింది.

## డాక్టర్ రఘు కుటుంబానికి సీపీఐ, ఏఐటీయూసీ నేతల పరామర్శ

మెట్‌పల్లి, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):



తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చిట్నేని రఘు మాతృమూర్తి పుష్పలత ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో సీపీఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్నా విశ్వనాథం, ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్ సోమవారం మెట్‌పల్లిలోని డాక్టర్ రఘు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పుష్పలత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కాతా వినయ్, జంగా ధ్యావతి స్వామితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె...?

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి..**

**సమ్మె నోటీసును ఎంపీడీవోకు అందించిన కార్మికులు...**



కోనరావుపేట సెప్టెంబర్ 21(విజన్ ఆంధ్ర):

మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించి మేని ఫెస్టోలో చెప్పిన విధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని కార్మికులకు కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని లేనియెడల బుధవారం నుండి నిరవధిక సమ్మె చేస్తున్నామని అట్టి నోటీసును కొనరావుపేట ఎంపీడీవో స్నిగ్ధకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి కార్మికుల కార్మికులతో కలిసి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెరిగిన తరుణంలో గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే అందించాలన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులకు అందించే అల్పాహారాన్ని ప్రైవేట్ సంస్థలకు ఇవ్వకుండా మధ్యాహ్న భోజన కార్మికుల చేతనే చేయించాలి. వీరి ప్రధాన డిమాండ్లు

ప్రభుత్వం ప్రకటించిన విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10 వేలు వేతనం వెంటనే అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి. ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. తదితర సమస్యలను పరిష్కరించాలి. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకాన్ని బంద్ చేసి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు ఎల్లారెడ్డి తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాలమణి, పి. వసంత, వెంకటలక్ష్మి, ఆర్. లక్ష్మి, నర్సవ్వ, సత్తవ్వ, రాద తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లు, అధికారులతో రేపు సమీక్ష

రాయికల్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బింగి చిరంజీవి తెలిపారు. కెపాసిటీ బిల్డింగ్, ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత నివేదికలతో సర్పంచ్‌లు, అధికారులు నిర్ణీత సమయానికి హాజరు కావాలని సూచించారు.

# సొంత పట్టా భూమిలో గద్దె నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదు

## సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని బాధితుడు మారంపల్లి నారాయణ విజ్ఞప్తి ప్రజావాణి, గ్రీవెన్స్ డేలో జిల్లా అధికారులకు ఫిర్యాదు

జగిత్యాల, డివిజన్ ఇంచార్జి సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర ):

తన సొంత పట్టా భూమిలో గద్దె నిర్మాణ పనులు చేపడుతున్న నూకపల్లి గ్రామ సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన మారంపల్లి నారాయణ జిల్లా అధికారులను కోరారు. ఈ సందర్భంగా బాధితుడు మీడియాతో మాట్లాడుతూ.. నూకపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 463లో తనకు 30 గుంటల సొంత పట్టా భూమి ఉందని తెలిపారు. అయితే స్థానిక సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ కొందరు వ్యక్తులతో కలిసి వచ్చి తన భూమిలో గద్దె నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆరోపించారు. గత రెండు రోజులుగా నిర్మాణ



పనులు ప్రారంభించారని, దీనిపై పలుమార్లు ప్రజావాణి, గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై జిల్లా సంయుక్త కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, ఎస్పీకి ఎండార్స్ చేశారని పేర్కొన్నారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్‌తో పాటు తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయ అధికారులను కలిసి తన సమస్యను వివరించినట్లు తెలిపారు. సర్పంచ్ తన పదవిని అడ్డుపెట్టుకొని, తాను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మనిషినని చెబుతూ అధికారులను బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు నారాయణ తెలిపారు. తనకు న్యాయం చేయాలని కోరినా అధికారుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని



వాపోయారు. సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ చేస్తున్నట్లు తాను ఆరోపిస్తున్న పనులు, బెదిరింపుల గురించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. తన భూమిలో జరుగుతున్న గద్దె నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి, సర్పంచ్‌పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల అధికారులను విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, సర్పంచ్ నుంచి తనకు ప్రాణహాని ఉందని, తనకు ఏదైనా ప్రాణనష్టం జరిగితే అందుకు శ్రీనివాస్‌దే బాధ్యత అని అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనకు రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీని, సంబంధిత అధికారులను కోరారు.

# ఇబ్రహీంపట్నంలో తీవ్రమవుతున్న కోతుల బెడద -- నివారణ చర్యలు చేపట్టాలని ప్రజావాణిలో వినతిపత్రం

సెప్టెంబర్ 21 ఇబ్రహీంపట్నం( విజన్ఆంధ్ర)

ఇబ్రహీంపట్నంలో గత కొన్ని నెలలుగా కోతుల సంచారం తీవ్రమై, ప్రజలు భయాందోళనల మధ్య గడుపుతున్నారని, వెంటనే అధికారులు స్పందించి కోతుల బెడద నుండి రక్షణ కల్పించాలి తెలంగాణ జనసమితి (జిజా) నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రోజున ఇబ్రహీంపట్నం మండల ఎంపీడీవో,తహశీల్దార్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ... గ్రామంలో కోతులు జనావాసాల్లోకి చొరబడి ఇళ్లలోని ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడమే కాకుండా మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులు చేసి గాయపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కోళ్లు, పెంపుడు జంతువులను సైతం చంపి తింటూ భయాందోళనకర వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని తెలిపారు. ఊరిలో ప్రజలు నెమ్మదిగా జీవించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, కోతులను పట్టుకుని అడవుల్లోకి తరలించేలా విధానపరమైన చర్యలు చేపట్టాలని, గ్రామ నివాసితులను ఈ సమస్య నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, మండల అధ్యక్షులు కంతి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఏశాల గంగారెడ్డి, నాయకులు ఎండీ రిజ్వాన్, కె. హరీష్, ఏ. సురేష్ , కస్తూరి భూమేశ్వర్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు...

# అర్చకుని కుటుంబానికి ఆర్థిక చేయూత

జగిత్యాల డివిజన్ ఇంచార్జి సెప్టెంబర్ 21( విజన్ ఆంధ్ర )

ప్రతినిత్యం గ్రామీణ ప్రాంతంలోని దేవాలయంలో ధూపదీప నైవేద్యం నిర్వహించే అర్చకుడు జగిత్యాల జిల్లా వెలుగటూర్ మండలం గుల్లకోట గ్రామానికి చెందిన సింహాచలం జగన్ అకాల మరణం సందర్భంగా ఆ కుటుంబానికి తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం మరియు ధూపదీప నైవేద్య అర్చక సమాఖ్య అండగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులతో బలవన్ మరణం పొందిన జగన్ కుటుంబం లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. అర్చకుని కుటుంబ పరిస్థితి తెలుసుకున్న తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షులు అన్నావజల ప్రసాద్ శర్మ మరియు కార్యవర్గ సభ్యులు అర్చకుని కుటుంబానికి అండగా నిలబడాలని నిర్ణయించింది. తోటి అర్చకుడికి సహాయం అందించాల్సిందిగా ధూప దీప నైవేద్య అర్చకులకు సంఘం ద్వారా పిలుపునిచ్చింది. అలాగే ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్యను కలుపుకొని అర్చకుల ద్వారా 1,08,000/-



లక్ష ఎనిమిది వేల రూపాయలను సేకరించి అర్చక కుటుంబానికి అందించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షుడు అన్నావుజల ప్రసాద శర్మ మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చక కుటుంబాలలో ఏ చిన్న ఇబ్బంది కలిగిన తట్టుకునే స్థితిలో లేవని ఆర్థికంగా అత్యంత దిగువ స్థాయిలో ఉన్నాయని అలాంటి సందర్భంలో అర్చకులం అందరం ఏకతాటిపై నిలబడి బాధిత కుటుంబానికి సహాయం అందించే విధంగా సిద్ధం కావాలని అర్చకులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కూడా ధూపదీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ వేతనాలు పెంచాలని కోరారు. ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్య తరఫున రాష్ట్ర కన్వీనర్ మహేంద్ర చార్యులు, అర్చక సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంగళం సంతోష్ శాస్త్రి, కోశాధికారి గాండ్ల రవికుమార్ అర్చక సంక్షేమ సంఘం క్రమశిక్షణ సభ్యులు ఒరుగంటి మాధవచార్యులు, కాపాల వెంకటాద్రి చారి స్వామి, తిరుక్కోవల్లూర్ శ్రీనివాసమూర్తి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ జగన్ కుటుంబానికి ఆర్థికంగా సహకరించిన అర్చకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతుల శ్రేయస్సే పాలకవర్గం మొదటి ఎజెండా...

## కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్...

కోనరావుపేట సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):




రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం లోని రైతుల శ్రేయస్సే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ మొదటి ఎజెండా అని చైర్మన్ చేపూరి గంగాధర్ గుప్త అన్నారు. చైర్మన్ గా నియమింపబడిన తర్వాత ఆయన సోమవారం పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ పాలకవర్గం సభ్యుల సలహాలు సూచనలతో సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. మండలంలోని రైతుల సమస్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో ముందుండి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. తమ పాలకవర్గం నియమకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూశెట్టి నాగరాజు గ్రామ శాఖ అధ్యక్షుడు దర్ర రవి,మండల కార్యదర్శి సదానందం నాయకులు పెంతల శ్రీనివాస్ అవధూత శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష

## అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డా. రవీందర్ నాయక్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో):

రాజన్న సిరిసిల్ల జిల్లా జవీడిఎం కార్యాలయాన్ని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. రవీందర్ నాయక్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రోగ్రాం అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాల పురోగతి, లక్ష్యాల సాధన, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ద్వారా అందుతున్న సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్, డిప్యూటీ జవీడిఎం డా. నాగేందర్ బాబు, డా. రామారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. అనిత, ప్రోగ్రాం అధికారులు డా. రామకృష్ణ, డా. వేణుగోపాల్ రెడ్డి, డా. నయీమ్ జహా తదితరులు పాల్గొన్నారు.

# మండపాల వద్ద చక్రధర్ రెడ్డి సందడి

## ముస్తాబాద్ మండలంలోని పలు మండపాల్లో ప్రత్యేక పూజలు.. ఘనంగా సన్మానం

**ముస్తాబాద్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పలు వినాయక మండపాలను కరీంనగర్ పార్లమెంట్ కో–కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి సందర్శించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, యువతతో చక్రధర్ రెడ్డి ఆత్మీయంగా మాట్లాడి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.పలు వినాయక మండపాల సభ్యులు కనమేని చక్రధర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు ప్రజలలో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు.యువత ఉత్సవాలను క్రమశిక్షణతో నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా వినాయక మండపాల నిర్వాహకులు, సభ్యులు, స్థానిక నాయకులు, యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పుస్తక పఠనంతోనే విజ్ఞానం.. మానసిక వికాసం...

## నవచేతన సంచార పుస్తకాలయం ప్రారంభం..

**కోరుట్ల, సెప్టెంబర్ 21(విజన్ ఆంధ్ర)**

పుస్తక పఠనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు విద్యార్థులు, యువతలో విజ్ఞానం, ఆలోచనా శక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో నవచేతన సంచార పుస్తకాలయం ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా పుస్తకాల ప్రాధాన్యతను వివరిస్తూ పుస్తకం మనిషి జీవితంలో మంచి మార్గదర్శిగా నిలుస్తుందని పేర్కొన్నారు.పుస్తకం కేవలం సమాచారాన్ని అందించే సాధనం మాత్రమే కాదని, మనిషి ఆలోచనా విధానాన్ని మార్చే శక్తివంతమైన సాధనమని నాయకులు తెలిపారు. పుస్తక పఠనం ద్వారా కొత్త విషయాలను తెలుసుకోవడంతో పాటు ఒక అంశాన్ని లోతుగా పరిశీలించే, ప్రశ్నించే,విశ్లేషించే సామర్థ్యం పెరుగుతుందన్నారు. వివిధ రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం ద్వారా వ్యక్తి తన జ్ఞాన పరిధిని విస్తరించుకోవచ్చని పేర్కొన్నారు.

పఠనంతో మానసిక వికాసం,మంచి పుస్తకాలు మనిషి ఆలోచనా ప్రపంచాన్ని విస్తృతం చేస్తాయని, ఇతరుల అనుభవాలు, సమాజంలోని పరిస్థితులు, చారిత్రక పరిణామాలను తెలుసుకోవడం ద్వారా సామాజిక అవగాహన, మానవీయ విలువలు, బాధ్యతాయుత ఆలోచనా విధానం పెంపొందుతాయని తెలిపారు.జీవిత చరిత్రలు,సాహిత్యం, చరిత్ర,విజ్ఞానం, సామాజిక అంశాలపై పుస్తకాలు చదవడం ద్వారా వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని అన్నారు.చెన్న విశ్వనాథం మాట్లాడుతూ,

### భాషా పరిజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం

నిరంతర పఠనం వల్ల పదసంపద పెరగడంతో పాటు భాషపై పట్టు, భావాలను స్పష్టంగా వ్యక్తీకరించే సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు.విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాహిత్య, విజ్ఞాన, చారిత్రక, సామాజిక అంశాలపై పుస్తకాలను చదవడం ద్వారా తమ పరిజ్ఞానాన్ని విస్తరించుకోవాలని సూచించారు.




### డిజిటల్ యుగంలో పుస్తక పఠనం

ప్రస్తుతం సెల్‌ఫోన్, సోషల్ మీడియా వినియోగం విస్తృతమైన నేపథ్యంలో తక్షణ సమాచారానికి అలవాటు పడకుండా లోతైన అవగాహన, ఏకాగ్రత, ఆలోచనా శక్తి కోసం పుస్తక పఠనానికి సమయం కేటాయించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు."పుస్తకాలు చదవండి.. జ్ఞానం పెంచుకోండి" అనే సందేశంతో సంచార పుస్తకాలయం ద్వారా పుస్తకాలను ప్రజలకు చేరువ చేయడం అభినందనీయమన్నరు.

పుస్తకం మనిషికి జ్ఞానాన్ని అందిస్తే పఠనం ఆ జ్ఞానాన్ని ఆలోచనగా, ఆలోచనను అవగాహనగా మార్చుతుందని పేర్కొన్నారు. "జ్ఞానాన్ని అందించేది పుస్తకం.. వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దేది పఠనం" అనే భావనతో ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు.నవచేతన సంచార పుస్తకాలయాన్ని విద్యార్థులు, యువత, ప్రజలు సద్వినియోగం చేసుకుని పఠన సంస్కృతిని పెంపొందించాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు, డాక్టర్ అనుప్ రావు, మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర,సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, తిరుమల వసంత గంగాధర్, అన్నం అనిల్, రుద్ర శ్రీనివాస్, కస్తూరి లక్ష్మీనారాయణ, ముల్క ప్రసాద్,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# రక్షణ పరికరాలను తక్షణమే సరఫరా చేయాలి.

**కమాన్ పూర్ సెప్టెంబర్ 21.(విజన్ ఆంధ్ర )**



సింగరేణి సంస్థలో అవసరమైన రక్షణ పరికరాలను వెంటనే సరఫరా చేయాలని ఏఐటియు సి నాయకులు డిమాండ్ చేశారు.

సోమవారం ఉదయం ఏడు గంటలకు ఓ సి పి లలో మరియు ఏ ఎల్ పి మైండ్ లో రక్షణ ఉత్పత్తి కి సంబంధించిన పరికరాలను సంస్థ పంపిణీ చేయాలని పేర్కొన్నారు. అవసరమైన రక్షణ పరికరాలను ఉత్పత్తికి సంబంధించిన డ్రిల్ రాడ్స్ డ్రిల్ బిట్స్ గిరిమిట్లు టెక్నిషన్లకు అవసరమైన టూల్స్ ను మరియు బూట్లను బ్లౌజ్లను లాకర్లను ఓపెన్ కాస్ట్ లలో ఉత్పత్తికి సంబంధించిన డోజర్స్ వాటి విడిభాగాలను గ్రేడర్స్ వాటి విడిభాగాలను శవల్స్ విడిభాగాలను ఆరో ప్లాంట్ విడిభాగాలను సేఫ్టీ కి సంబంధించిన అన్నింటిని సమకూర్చాలని ఆశిత్రి అన్ని మైండ్స్ ఉ డిపార్ట్మెంట్లలో సంబంధిత అధికారుల ద్వారా ఆర్థిక జిఎంఆర్లకు మెమోరండం పంపడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 బ్రాంచ్ కార్యదర్శి ఎం రామచంద్రారెడ్డి అదనపు కార్యదర్శి డి.టి.రావు ఆర్గనైజింగ్ సెక్రెటరీ రంజిత్ ఫిట్ ఫిట్ కార్యదర్శిలు గంగాధర్ సురేష్ మల్లేష్ పోశం నక్క రమేష్ అన్ని కమిటీల మెంబర్స్ పాల్గొనడం జరిగినది.

# సెల్‌ఫోన్ ఉంటేనే ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే. వేంకయ్య

**మెట్‌పల్లి డివిజన్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):**



విద్యార్థుల వద్ద సెల్‌ఫోన్ ఉంటేనే ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్)కు సంబంధించిన రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుందని మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య తెలిపారు. మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్‌పై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు తప్పనిసరిగా సెల్‌ఫోన్లు వెంట తీసుకురావాలని సూచించారు. ఒక్కో విద్యార్థి ఒక సెల్‌ఫోన్ ద్వారా మాత్రమే ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల దోస్త్ ఐడీ లేదా సెల్‌ఫోన్ నంబర్ ద్వారా ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ద్వారా ప్రభుత్వం అందించే వివిధ సౌకర్యాలను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, అకాడమిక్ కో–ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ఓడీ మనోజ్ కుమార్, మెంటర్లు, మెంటీలు అంజయ్య, శ్రీకాంత్, సత్యశోధన్, మధుతో పాటు విద్యార్థినీ విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపు 15 మంది విద్యార్థులు ఎఫ్ఆర్ఎస్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

# నిమజ్జనం ప్రశాంతంగా సాగాలి

## మండప నిర్వాహకులకు ముత్తారం ఎస్ఐ రవికుమార్ సూచనలు

**ముత్తారం,సెప్టెంబరు 21(విజన్ ఆంధ్ర)**



గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు మండప నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని ముత్తారం ఎస్ఐ ఎన్. రవికుమార్ సూచించారు. రాబోయే నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండప నిర్వాహకులతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నిమజ్జన ఊరేగింపులో పాటించాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు.నిమజ్జన కార్యక్రమం సామరస్యపూర్వక వాతావరణంలో సజావుగా జరిగేలా పోలీసు శాఖకు మండప నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని ఎస్ఐ రవికుమార్ కోరారు.

## అంగనాడి కేంద్రలలో పోషణమాస కార్యక్రమాలు

**మేడిపల్లి / భీమారం, సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర ) :**



జగిత్యాల జిల్లా ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టులోని భీమారం, పసునూరు, వల్లంపల్లి, కల్వకోట గ్రామాలలోని అంగనవాడి కేంద్రాలలో పోషణమాస కార్యక్రమాలను ఆయా గ్రామలా సర్పంచులా అధ్యక్షతన, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, మంచి పోషకాహారం తీసుకోవాలని అమ్మాయిలు అబ్బాయిలు దృఢంగా ఉండాలని, పోషణ అనేది కేవలం ఆడవారికి కాదని పురుషులకు కూడా అవసరమేనని తెలుపుతూ, అంగన్వాడి కేంద్రలలో వంటల విధానం, మెను చార్ట్ లపై అవగాహన కల్పించారు. అ

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**గ్రీవెన్స్ డేలో 19 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ మహేష్ బి. గితే**

**ఫిర్యాదులను చట్టపరంగా సత్వరం పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఆదేశం**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.

సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 19 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఫిర్యాదులను చట్టపరంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా



చర్యలు తీసుకోవాలన్నారు.

గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కారంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం...

**కోనరావుపేట సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్ ఎస్సై రామ్మోహన్ పాల్గొని వినాయకుని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్నిగ్ధ తహసిల్దార్ వరలక్ష్మి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాసెట్టి నాగరాజు గ్రామ వార్డు సభ్యులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన:డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, డాక్టర్ రవీందర్ నాయక్.

**బోయినిపల్లి సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):** రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీందర్ నాయక్, కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య, ఆరోగ్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, ల్యాబొరేటరీ మరియు ఔట్ పేషెంట్ ( ఓ పి) విభాగాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. ఫార్మసీలో అవసరమైన మందుల లభ్యత, మందుల నిల్వలు, వాటి నిర్వహణను పరిశీలించారు. ప్రజలకు అవసరమైన ముఖ్యమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. ల్యాబొరేటరీని పరిశీలించి రోగులకు అందిస్తున్న వివిధ పరీక్షలు, పరీక్షలకు అవసరమైన సామగ్రి లభ్యత మరియు రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. రోగులకు అవసరమైన పరీక్షలను సకాలంలో నిర్వహించి, పరీక్షల ఫలితాల ఆధారంగా అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా ఓపీ రికార్డులు, వివిధ రిజిస్టర్లను పరిశీలించి, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలు, వారికి అందిస్తున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు. అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బందితో డాక్టర్ రవీందర్ నాయక్ నేరుగా మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, గర్భిణీలు మరియు చిన్నారులకు అందిస్తున్న సేవలు, సీజనల్ వ్యాధుల నివారణకు చేపడుతున్న చర్యలు తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవలను చేరవేయడంలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి కుటుంబంతో నిరంతరం సంబంధం కలిగి ఉంటూ అవసరమైన ఆరోగ్య సేవలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా మరియు ఇతర సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. జ్వర



కేసులపై నిరంతర నిఘా ఉంచాలని, జ్వర లక్షణాలతో బాధపడుతున్న వారిని వెంటనే గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించి, సకాలంలో చికిత్స అందించాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ఇళ్లు మరియు పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి నిర్మూలించడం వంటి చర్యలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని ఆరోగ్య సిబ్బందికిసూచించారు. పాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సమయానుకూలమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలో మందులు, పరీక్షలకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని డాక్టర్ రవీందర్ నాయక్ సూచించారు. ఈ సందర్శనలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఏంజెలిన్ ఆల్ఫ్రెడ్, జిల్లా వైద్య అధికారులు డాక్టర్ రాంరెడ్డి, డాక్టర్ నాగేంద్రబాబు, కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రేణు ప్రియాంక, జిల్లా డేటా మేనేజర్ కార్తీక్, ఆశా కార్యకర్తలు మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నామాపూర్‌లో అనమేని సుధాకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

**ముస్తాబాద్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం కాంగ్రెస్ నాయకులు అనమేని సుధాకర్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడిని దర్శించుకున్న భక్తులకు, గ్రామస్థులకు అన్నప్రసాదాన్ని అందించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఉత్సవాల్లో ఐక్యత, సోదరభావం మరింత పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ జిల్లా అధ్యక్షుడు కొండం రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్దిగారి శ్రీనివాస్, తలారి నర్సయ్య, మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, పాలకేంద్రం చైర్మన్ వెన్నమనేని నారాయణరావు, వార్డు సభ్యుడు కారంగుల వెంకట్రావుతో పాటు యువసేన యూత్ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**కమాన్ పూర్ సెప్టెంబర్ 22.(విజన్ ఆంధ్ర )**



కమాన్‌పూర్ మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని కమాన్‌పూర్ మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాటికొండ శంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. లఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, రాచకొండ రవి, కొండ వెంకటేష్, తోట రాజు కుమార్, ఎల్లబోయిన రామ్మూర్తి, ముకిద్, మనుక ఓదెలు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు..

## వ్యవసాయ సహకార సంఘం చైర్మను కు ఘన సన్మానం...

**కోనరావుపేట సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామస్తులు వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చేపూరి గంగాధర్ ను సోమవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో



సీనియర్ నేత పేరు పొందిన ఆయనను పార్టీ గుర్తించి పదవి బాధ్యతలను అప్పగించడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాశెట్టి నాగరాజు,దర్ర రవి, అవధూత శ్రీధర్,పెంతల శ్రీనివాస్,నాగండ్ల భూమేష్, లవన్,కార్ల రాజేశం, గుంటి సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలల్లో వెంటనే విద్యా వాలంటీర్లను నియమించాలి:టిఆర్టిఎఫ్.

**జీవో 25ను వెంటనే సవరించాలి..బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ.**

**డీఎస్సీ ద్వారా ఎస్జీటీ పోస్టులను, శాశ్వతంగా భర్తీ చేయాలి.**




**బోయినిపల్లి సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):** ప్రాథమిక పాఠశాలల్లో తీవ్రంగా ఉన్న ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు, ప్రభుత్వం వెంటనే విద్యా వాలంటీర్లను నియమించాలని, జీవో 25ను వెంటనే సవరించాలని, తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. బోయినిపల్లి మండలంలో నిర్వహించిన టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి, జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యాబోధనకు తీవ్ర విఘాతం కలుగుతోందన్నారు. 70 మంది విద్యార్థులున్న పాఠశాలల్లో కేవలం ఇద్దరే ఉపాధ్యాయులు ఉండటం ప్రాథమిక విద్యకు శ్రేయస్కరం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలోని కిందిస్థాయి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో అధికారులు విఫలమవుతున్నారని, సర్ ప్లస్ టీచర్లు ఉన్నారంటూ పత్రికల్లో వస్తున్న వార్తలు వాస్తవం కాదని స్పష్టం చేశారు.ఉపాధ్యాయ కొరతను తాత్కాలికంగా తీర్చడానికి విద్యా వాలంటీర్లను నియమించడంతో పాటు, శాశ్వత ప్రాతిపదికన డీఎస్సీ నిర్వహించి ఎస్జీటీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం ఉపాధ్యాయుల కొరతను వెంటనే తీర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ బోయినపల్లి మండల అధ్యక్షుడు సిరిపురం రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి చిలకపాటి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు శ్రీరాముల సతీష్, నాయకులు నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో ఘనంగా కొండ లక్ష్మణ బాపూజీ వర్ధంతి



**రాయికల్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):** కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, దాసరి గంగాధర్, సామల్ల సతీష్, ఆడెపు రాజీవ్, దాసరి శ్రీనివాస్, ప్రవీణ్, మారుతి, భాస్కర్, లక్ష్మీనారాయణ, రాజేష్, సాయి, రంజిత్‌తో పాటు కుల పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పెంచికల పేట గ్రామ అభివృద్ధికి నిధులు ఇవ్వండి.

**మంత్రి శ్రీధర్ బాబును కలిసిన సర్పంచ్-పల్లె మాధవి.**



**కమాన్ పూర్ సెప్టెంబర్ 21.(విజన్ ఆంధ్ర )** కమాన్ పూర్ మండలంలోని పెంచికలపేట గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును సర్పంచ్ పల్లె మాధవి నారాయణ కోరారు.కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధి మరియు గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి సంబంధించి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పెంచికల్ పేట్ గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల గురించి మంత్రికి వివరించారు. ముఖ్యంగా,పెంచికల్ పేట్ నుండి రేపల్లెవాడ వరకు రహదారి నిర్మాణం,1వ వార్డులో మద్దెల వాగు పై కల్వర్టు నిర్మాణం, 1వ, 2వ వార్డుల్లో డ్రైనేజీ నిర్మాణం, అవసరమైన సీసీ రోడ్ల నిర్మాణం మరియు ఎన్టీపీసీ, సింగరేణి సంస్థల సీఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం వంటి అంశాలను వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టేందుకు సహకరించాలని సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ మంత్రి శ్రీధర్ బాబును కోరారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.గ్రామ అభివృద్దే లక్ష్యంగా ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ పేర్కొన్నారు..

# మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారిద్దాం.

**కమాన్ పూర్, సెప్టెంబర్ 21:(విజన్ ఆంధ్ర )**



మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించే బాధ్యత మనందరిపై ఉందని జూలపల్లి సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయికుమార్ అన్నారు.కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇంటింటికి మొక్కల పంపిణీ స్థానిక సర్పంచ్ పోలుదాసరి వనిత - సాయికుమార్ ఆధ్వర్యంలో చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండి శంకర్, వేముల సత్యనారాయణ, బొల్లంపల్లి సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గుమ్మడి సదయ్య, ఉపాధి హామీ కూలీలు, మహిళలు, ప్రజలు పాల్గొని మొక్కలు తీసుకోవడం జరిగింది.

# 21 ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మాదిగలకు చోటేది?

**మాదిగలపై సవితి తల్లి ప్రేమను చూపుతున్న ప్రభుత్వం.**


**ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పై కలెక్టర్‌కు మల్లారపు అరుణ్ పిర్యాదు**



**కమాన్‌పూర్, సెప్టెంబర్ 21: (విజన్ ఆంధ్ర )** కమాన్‌పూర్ గ్రామంలో ఇటీవల ప్రకటించిన 21 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక్క కుటుంబానికి కూడా ఇల్లు కేటాయించలేదని బీజేపీ నాయకుడు మల్లారపు అరుణ్‌కుమార్ అన్నారు. ఈ అంశంపై సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఫిర్యాదు చేసి, మాదిగ సామాజిక వర్గానికి చెందిన అర్హులైన కుటుంబాలకు కనీసం మరో 10 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమాన్‌పూర్ గ్రామంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన పలువురు పేద కుటుంబాలు సొంత ఇళ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.మాదిగ సామాజిక వర్గానికి చెందిన అర్హులైన కుటుంబాలను గుర్తించి, వారికి కనీసం మరో 10 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సామాజిక న్యాయం పాటిస్తూ అర్హులైన పేద కుటుంబాలందరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# కిరాణా, బేకరీ షాపుల్లో పోలీసుల తనిఖీలు

**గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు**



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్, రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ పరిసరాల్లో కిరాణా, బేకరీ తదితర దుకాణాల్లో పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో కలిసి సోమవారం తనిఖీలు నిర్వహించారు.
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.
తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ బృందంతో పాటు కానిస్టేబుల్ సదుర్ల సతీష్ పాల్గొన్నారు. మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ



**వేములవాడ, సెప్టెంబర్ 21( విజన్ ఆంధ్ర ):** వేములవాడ రూరల్ మండలం మాజీ ఎంపీపీ బండ మల్లేశం వెంకటంపల్లి మాజీ సర్పంచ్ బండ శ్రీనివాస్ తల్లి గారైన బండ హన్మవ్వ మాజీ ఎంపీటీసీ మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తబీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి తెలిపారు బీఆర్ఎస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, మాజీ సర్పంచులు చంద్రం, మ్యాకల శ్రీనివాస్, రేగుల రాజేశం,పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, మొగిలి అంజయ్య, నేదురి నాగరాజు, నేదురి సంతోష్, నారెడ్డి నాగరాజు, బండ అంజి, శేఖర్, రాజేందర్ అనిధర్ రెడ్డి తదితరులు ఈ పరామర్శ లో ఉన్నారు.